
షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


మంచాల మండలంలోని ఆరుట్లలో బస్సును ప్రారంభించి బహిరంగ సభకు బయలుదేరి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


యాచారం మండలం నందివనపర్తిలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ఊరూవాడా కదిలింది..


ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను ఎగురవేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, మాజీ ఎంపీపీ కృపేశ్ తదితరులు

**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు**

**ఊరూరా గులాబీ జెండాల ఆవిష్కరణ**

**గులాబీ మయంగా పట్టణాలు, పల్లెలు**

**బస్సులు, కార్లలో సభా ప్రాంగణానికి.. స్వచ్ఛందంగా తరలివెళ్లిన జనం**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఇంటికో జెండా.. ఊరికో బస్సు అనే నినాదంతో వాహనాల్లో పెద్దఎత్తున గులాబీ శ్రేణులు తరలివెళ్లారు. ముందుగా మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. మున్సిపాలిటీలోని వార్డులు, గ్రామాలకు కేటాయించిన ఇన్‌చార్జిలతో కలిసి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు, సామాన్య ప్రజలు తరలివెళ్లడంతో పండుగ వాతావరణం కనిపించింది.

**- న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 27**


కేశంపేటలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి


పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ వద్ద జెండా ఊపి బస్సులు, కార్లను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ తదితరులు


ఆమనగల్లులోని శెట్టిపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు అర్జున్‌రావు ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు బయలు దేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు


చేవెళ్ల టౌన్ : వరంగల్ సభకు చేవెళ్ల నుంచి తరలి వెళ్తున్న పార్టీ శ్రేణులు


మొయినాబాద్‌లోని ఎన్కేపల్లి నుంచి సభకు బస్సులో వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొందుర్గు మండలం చౌదరిగూడ నుంచి సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నేతలు


పెద్దఅంబర్‌పేట్ : తట్టిఅన్నారం నుంచి బీఆర్ఎస్ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


చేవెళ్ల టౌన్ : బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్


కొందుర్గులో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న నేతలు


మంచాల: ఆరుట్ల నుంచి రజతోత్సవ సభకు బస్సులో తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


మాడ్గుల మండలంలో జెండా ఆవిష్కరిస్తున్న సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి


ఆదిబట్లలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తుర్కయాంజాల్ సాగర్ రహదారిపై జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


కేశంపేట : కొండారెడ్డిపల్లి నుంచి బయలుదేరుతున్న బీఆర్ఎస్ నేతలు


ఇబ్రహీంపట్నంలోని ఉప్పరిగూడలో తరలివెళ్తున్న పార్టీ నేతలు


చేవెళ్ల రూరల్ : రజతోత్సవ సభకు వెళ్తున్న ఊరెళ్ల బీఆర్ఎస్ నాయకులు


చేవెళ్ల రూరల్ : ఈర్లపల్లి గ్రామం నుంచి సభకు బయల్దేరిన బీఆర్ఎస్ నాయకులు


ఆదిబట్లలోని కొంగరకలాన్ గ్రామం నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు


షాబాద్ మండలం చందనవెల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ శ్రేణులు


మంచాల: జాపాలలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


మొయినాబాద్‌లోని చిన్నమంగళారం నుంచి వరంగల్ సభకు వెళ్తున్న నాయకులు


షాబాద్ మండలం పరిధిలోని హైతాబాద్ నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

## గుడిసెవాసులకు ఇంటి పట్టాలివ్వండి: సీపీఐ

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 27: గుడిసె వాసులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని కుంట్లూరు రెవెన్యూ రావి నారాయణరెడ్డి కాలనీలో మంటల్లో కాలిపోయిన గుడిసెలను ఆదివారం సీపీఐ జాతీయ సమితి నాయకులు వెంకట్‌రెడ్డి, వీఎస్ బోస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడిసెలు అనుమానాస్పదంగా అగ్నికి ఆహుతి కావడంతో గుడిసె వాసుల వద్ద కట్టుబట్టలు తప్ప మరేమీ మిగలలేదన్నారు. బాధితుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని, వారికి రూ.లక్ష , నిత్యావసర సరుకులు అందించి రేవంత్ సర్కారు ఆదుకోవాలని కోరారు. గుడిసె వాసులకు శాశ్వత పరిష్కారం దిశగా ఇంటి పట్టాలు అందించి, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పథకంలో భాగంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ పక్షాన విన్నవిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జంగయ్య, రవీంద్రచారి, యాదిరెడ్డి, పర్వతాలు, శేఖర్‌రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, ధర్మేంద్ర, హరిసింగ్‌నాయక్, నర్సింహ, యాదగిరి, మధు, నవనీత, అరుణ, ప్రసాద్, వంశీ వర్ధన్, శ్రీదేవి, వెంకటేశ్, సైదులు, సుజాత, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల ఘర్షణలో హోంగార్డు మృతి


వెంకటేశ్ (ఫైల్)

యాచారం, ఏప్రిల్27: ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో ఓ హోంగార్డు మృతి చెందిన ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి సీఐ నందీశ్వర్‌రెడ్డి, స్థానికులు తెలిపిన ప్రకారం.. మండలంలోని గున్‌గల్ గ్రామానికి చెందిన మేడిపల్లి వెంకటేశ్ (35) హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామంలో తన ఇంటి ఎదుట ఉన్న డ్రైనేజీ విషయంలో ఇరుగుపొరుగు వారైన ప్రశాంత్, పవన్, యాదమ్మ అనే వ్యక్తులకు వెంకటేష్‌కు మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో వెంకటేష్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడితో గొడవపడి దాడి చేసిన వారిపై కేసు పెట్టేందుకు తన భార్యతో యాచారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. అక్కడ తీవ్ర అస్వస్థతకు గురైన అతను ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే వెంకటేశ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని హైదరాబాద్‌లోని వనస్థలిపురం పీఎస్‌కు తరలించారు. తన భర్తను ప్రశాంత్, పవన్, యాదమ్మ అనే ముగ్గురు కలిసి ఛాతిపై కొట్టడంతోనే తన భర్త మృతి చెందినట్లు మృతుడి భార్య స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చేపలు పట్టేందుకు వెళ్లి మరొకరు..

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 27 : చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు అందులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డుకు చెందిన గడ్డం లక్ష్మయ్య(44) అదే వార్డులోని గూడెపు చెరువులో శనివారం చేపలు పట్టడానికి వెళ్లాడు. ఆదివారం మధ్యాహ్న సమయంలో చెరువులో మృతదేహమై కనిపించాడు. మృతుడికి ఫిట్స్ వస్తుందని, గతంలో కూడా కిందపడిపోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 27: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదివారం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజు, బస్వం, కృష్ణారెడ్డి, మంగులాల్, అర్జున్‌లక్ష్మణ్, మోహన్, అనిల్, శ్రీనివాస్, వెంకటేశ్, శ్రీను ఉన్నారు.

